**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది. 04.06.2017.**

# మహిళా మిత్ర

**మహిళల రక్షణ సహాయ సమాచార అవగాహనా సదస్సు**

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు చూపి వారికి తగు రీతిలో న్యాయం చేయాలనే ఉద్దేశంతో ది.13.04.2016న నగర పోలీస్ కమీషనర్ గారు మహిళా మిత్ర అను పేరుతో ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోనే ప్రధమంగా సమస్యల వద్దకే పోలీస్ అనే నినాధంతో ఈ విభాగం పనిచేస్తుంది. ఈ విభాగంలో మహిళలకు ముఖ్య ప్రాధాన్యత ఇస్తూ, సమాజంలో మహిళలు ఎదుర్కొనే వివిధ సమస్యలకు పరిష్కారం చూపించడానికి మరియు మహిళా హక్కులను కాపాడి, వారికి పూర్తి భరోసా కల్పించేందుకు ఈ ప్రత్యేక విభాగం పనిచేస్తుంది. మహిళల సమస్యలపై పనిచేస్తున్న వివిధ ప్రభుత్వ విభాగాలు, ఎన్.జి.ఓ.లు, మహిళా సంఘాల సభ్యులతో డివిజన్లు మండలాల వారిగా మరియు నగరస్థాయిలో ఈ మహిళా మిత్ర కమిటి ఏర్పాటు చేసి మహిళల సమస్యలను తీర్చడానికి ప్రయత్నం చేస్తారు.

ఈ క్రమంలో భాగంగా నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐ.పి.యస్ గారి ఆధ్వర్యంలో గత సంవత్సరం ఎప్రియల్ నెలలో ఫన్‌టైం క్లబ్‌లో, మే -2016న గ్రీన్ వ్యాలీ హోటల్, ఒన్‌టౌన్‌లో, డిసెంబర్ నెలలో అలపాటి కళ్యాణమండపంలో, జనవరి -2017న న్యాక్ కళ్యాణమండపంలలో, ది.04.05.2017 న మరియు ది.05.05.2017న గాంధీనగర్‌లోని శ్రీ రామా ఫంక్షన్ హాలు నందు నగరంలో ఏర్పాటు చేసిన మహిళా మిత్ర స్వచ్ఛంద సేవకులకు మరియు విజయవాడ నగరంలోని ప్రతి పోలీస్ స్టేషన్ నుండి ఇద్దరు మహిళా కానిస్టేబుళ్ళను సమన్వయ కర్తలుగా ఏర్పాటు చేసి, వీరందరికి రెండు రోజుల పాటు మహిళా మిత్రపై అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయడం మరియు ఆయా ఏరియాలలోని మహిళలను మహిళా మిత్ర సభ్యులుగా, సమన్వయ కర్తలుగా ఏర్పాటుచేయుటకు వీలుగా ఆవగాహానా కార్యాక్రమాలు చేపట్టడం జరిగింది.

ఈ సందర్భంగా ఈ రోజు అనగా ది.04.06.2017న సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని జి.యస్.ఆర్ ఫంక్షన్ హాలు నందు విజయవాడ నార్త్ ఏ.సి.పి.శ్రీ రమేష్‌బాబుగారి ఆధ్వర్యంలో సత్యనారాయణపురం ఇన్స్‌పెక్టర్ శ్రీ సత్యనారాయణగారు సత్యనారాయణపురం ఏరియాలోని 80 మహిళలతో మహిళా మిత్రపై అవగాహనా కార్యక్రమం చేపట్టడం జరిగింది.

మహిళ మిత్ర సభ్యులందరికి వివిధ అంశాలు మరియు మహిళల రక్షణకోరకు ప్రభుత్వాలు చేసిన చట్టాలు, వాటిని మెరుగైన రీతిలో ఏవిధంగా ఉపయోగించి సమస్యలలో ఉన్న మహిళలను మంచిచేయాలో అన్న విషయాలపై అవగాహన కల్పించడం జరిగింది. సమాజంలో వివిధ మహిళల సమస్యలపై పోరాడి గాంధీజి కలలు కన్న మహిళా స్వాతంత్రాన్ని సాధించడానికి అందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని కోరారు.

---xx---